

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




## ప్రయాణం ప్రాణాంతకం....

పారిశ్రామిక వాడలో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణిస్తున్న కార్మికులు

ద్విచక్ర వాహనాలకు తప్పని తిప్పలు చినుకు పడితే చిత్తడే రోడ్ అంతా

## సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు

విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు.



# జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు

- జిల్లా కలెక్టర్. పి. ప్రావీణ్య
- కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల్ల తనిఖీ
- విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు.



# విద్యార్థులకు సొంత ఖర్చులతోయూనిఫామ్ అందజేసిన గ్రామ యువకుడు యాదగిరి

- అన్ని దానల కంటే విద్యాదానం గొప్ప.
-తొగుట సిఐ షేక్ లతీఫ్.
- అక్షర జ్ఞానంతోనే సమాజ మార్పు.
-ఎంఈవో సత్యనారాయణరెడ్డి.

**రాయపోల్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** అన్ని దానాలకంటే విద్యాదానం మహా గొప్పదని విద్య ధారణ దేశం అభివృద్ధి చెందుతుంద ని సమాజ మార్పు అక్షర జ్ఞానంతోనే సాధ్యమవుతుందని అలాంటి విద్యాభివృద్ధికి,పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,తాను చదువుకున్న పాఠశాలకు తన వంతు సహకారం అందిస్తూ దాతృత్వం చాటుకున్న గంగి యాదగిరి ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తొగుట సిఐ షేక్ లతీఫ్, మండల ఎంఈవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాలలో గంగి యాదగిరి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టై బెల్ట్, ఐడి కార్డు, షూ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పిస్తే ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల కంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్న మంచి గౌరవం గుర్తింపు విలువ పొందాలన్న చదువు ద్వారనే సాధ్యం అవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని అది సాధించే వరకు శ్రమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తారని అలాంటి వారికి గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. తాను చదువుకున్న



పాఠశాలకు తన వంతు సహకారం అందించి పాఠశాల అభివృద్ధి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కృషి చెయ్యాలనే సంకల్పంతో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టై బెల్టు, ఐడి కార్డులు, షూ అందజేసినందుకు గంగి యాదగిరిని పాఠశాల పక్షాన ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులందరూ బాగా చదివి పై తరగతులకు వెళ్లాలని పాఠశాలకి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యాదగిరి సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ కుంచం మానస, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు నవీన్, ముత్యం రెడ్డిహెూంగార్డు దేవరాజ్,గ్రామస్తులు బిక్షపతి, కృష్ణ, కనకా రెడ్డి, దయాకర్ రెడ్డి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రత్యేకాధికారి ఆకస్మిక సందర్శన

-విద్యార్థుల సామర్థ్యం పట్ల ఖుష్



**కొండపాక, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి) :-**మండలంలోని సిరిసినగండ్ల ప్రాథమిక పాఠశాలను జిల్లా ప్రత్యేకాధికారి, రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల ప్రతిభ, విద్యార్థుల కనీస సామర్థ్యాలు పరిశీలించారు.విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ఈ స్థాయికి తీసుకువచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. గురువారం జిల్లా స్థాయి మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుల సమావేశం లో డైరెక్టర్ రమేష్ జయప్రకాష్ రెడ్డిని సన్మానించడం జరిగింది. సిర్సినగండ్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తమ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆటోలు ఏర్పాటు చేయడం, సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహణ కోరకు విద్యావాలాంటీర్లను నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల గోడల కు విద్యార్థులు నేర్చుకొనే విధంగా చిత్రాలు వేయించడం సంతోషం గా ఉందన్నారు. ఈ సమావేశంలో సుమారు 15 అంశాలపై సమీక్ష నిర్వహించి, జిల్లా విద్యాధికారి, కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, క్లస్టర్ ప్రధానోపాధ్యులకు డైరెక్టర్ గాజర్ల రమేష్ గారు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

# ఈ నెల 21 న సిద్దిపేటకు “కవిత”

ప్రేమతో పిలిచినందుకు.. చింతమడక గ్రామానికి
- ఎంగిలిపూల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొనేందుకే
-రాజకీయ ప్రసంగం ఉండదంటున్న ప్రతినిధులు

**సిద్దిపేట,సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి)బీ-**గత కొద్ది రోజులుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సిద్దిపేట నియోజకవర్గంలోని చింతమడక గ్రామంలో పర్యటన ఉండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు పై తీవ్ర ఆరోపణలు చేసిన అనంతరం హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే చింతమడక ఉండటం, హాట్ కామెంట్స్ అనంతరం కవిత 21 వ తేదీన చింతమడక కు వస్తుండటంతో పొలిటికల్ కామెంట్స్ ఏమైనా ఉంటాయా అన్న చర్చకు తెలంగాణ జాగృతి ప్రతినిధులు అలాంటి కామెంట్స్ ఏమి ఉండవని తేల్చి చెప్పారు. చింతమడక గ్రామస్థులు, ప్రధానంగా మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు రావాలన్నా ఆహ్వానం మేరకే కవిత చింతమడక వస్తున్నట్లు జాగృతి ప్రతినిధులు తెలిపారు.



## కలెక్టర్ పై ఎంపీ ఆగ్రహం

**అదిలాబాద్ :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ శ్రీహర్షపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్‌లు చేసిన రిప్లై ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభోత్సవం వేళ ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు. దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలోనే ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఎంపీ ప్రశ్నించారు. రామగుండం ఎయిర్ పోర్ట్,ఇఎస్ఐ ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన.


దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 18:** ప్రజా జ్యోతి ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి . గురువారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సర్వే గారి యాదవ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి మరణించగా విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు కొమ్మెర పూజిత వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు





జిల్లా కలెక్టర్. పి. ప్రావీణ్య

కొండాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన కలెక్టర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ అందించాలి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సంగారెడ్డి , సెప్టెంబర్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని పి హెచ్ సి ఆరోగ్య కేద్రాన్ని ,ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భముగా పి హెచ్ సీ ను కలెక్టర్ తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం, మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలెక్టర్ ఆదేశించారు.ఆస్పత్రికి అవసరమైన రిక్రూట్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు .ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తూ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు . గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది , అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి, వేణు గోపాల్, తహసిల్దార్ అశోక్,, ఆత్మ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి) 18 సెప్టెంబర్ : విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయు లకు సూచించారు.గురువారం మెదక్ మండలంలోని మంబోజిపల్లి లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న పరిసరాల ను, వంటశాలను, వాటర్ సౌకర్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న అనేక రకాల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతు లుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపుని చ్చారు. దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లో ఉందని వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు.విద్యార్థులతో సరదాగా ముచ్చటించి పలు ప్రశ్నలను అడిగారు వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం ప్రాణాంతకం...

పారిశ్రామిక వాడలో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణిస్తున్న కార్మికులు

ద్విచక్ర వాహనాలకు తప్పని తిప్పలు చినుకు పడితే చిత్తడే రోడ్ అంతా



**మనోహరాబాద్, సెప్టెంబర్ 18 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కలకాలం నుంచి ముప్పిరెడ్డిపల్లి వచ్చు దారిలో రోడ్లు గుంతల మయంగా మారడంతో ఓ పక్క ద్విచక్ర వాహనదారులు మరోపక్క పరిశ్రమల పని చేసే కార్మికులకు నడుచుకుంటూ వెళ్లాలంటే ప్రయాణం ప్రమాదకరం అన్న విధంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహించిన గజ్వేల్ నియోజకవర్గం కావడంతో ఇప్పుడు ఉన్న ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నిధులు ఇవ్వకుండా రోడ్లు వేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పలువురు మండిపడుతున్నారు. పలు పరిశ్రమలలో మహిళా కార్మికులు రాత్రి 7 గంటలకు ఇంటికి వెళ్లాలంటే ఎప్పుడు ఏ గుంతలో పడి ప్రమాదాల గురవుతారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాణాలు ముఖ్యమా లేక రోడ్లు వేయకుండా కెసిఆర్ పై కక్ష సాధింపు తో రోడ్లు వేయడం లేదా అని పలువురు ఆరోపిస్తున్నారు. పారిశ్రామిక ద్విచక్ర వాహనదారులతోపాటు మహిళా కార్మికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గుండె గుబ్బులు మన ప్రాణ ఇంటికి చేరుకోవాల్సి వస్తుందని మహిళా వాపోతున్నారు. పరిశ్రమలో పనిచేసే మహిళా కార్మికులు ఇంటికి వచ్చేసరికి ఆలస్యం కావడంతో తన భర్తలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళా కార్మికులు వాపోతున్నారు రాత్రి అయితే మహిళా కార్మికులు ఇంటికి వెళ్లాలంటే పరిశ్రమల్లో వేసే లైట్లు కళ్ళకల్, వెళ్లే దారిలో లేకపోవడంతో మహిళా కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. టి జి ఐ ఐ సి శివారు వరకే వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అక్కడినుండి గ్రామపంచాయతీ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మహిళా కార్మికులు కోరుతున్నారు.

# ఎన్ సి సీ లో ప్రతిభ కనభరచిన గీతం విద్యార్థి


– క్యాడెట్ ధనిక్ బాబా ప్రతిభ

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఢిల్లీ కంటోన్మెంట్‌లోని ఎన్‌సీసీ డైరెక్టర్ జనరల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 12 వరకు జరిగిన ప్రతిష్టాత్మక అఖిల భారత థల్ సైనిక్ క్యాంప్ 2025లో గీతం విశ్వవిద్యాలయం జూనియర్ అండర్ ఆఫీసర్ దాసరి ధనిక్ బాబా గీతం తరఫున పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన ప్రదర్శించిన దృఢత్వం, క్రమశిక్షణ, అంకితభావం పట్ల గీతం కేర్ టేకింగ్ ఎన్‌సీసీ అధికారి అజయ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "దుమ్ముతో నిండిన పరేడ్ మైదానం నుంచి ఢిల్లీలోని ఘన వేదిక వరకు ధనిక్ చేసిన ప్రయాణం, ఎన్‌సీసీ అజేయ స్ఫూర్తికి ప్రతీక" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విజయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు చౌదరి తదితరులు అభినందించారు. ఈ




ఘనత గీతం ఎన్‌సీసీకి చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని, భవిష్యత్తులో ధనిక్ మరిన్ని పురస్కారాలు సాధిస్తారని వారు ఆకాంక్షించారు.

# బీజేపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి జోతి పండల్ రాజీనామా



జహీరాబాద్ సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి న్యూస్ )జహీరాబాద్ పట్టణంలో జోతిపండల్ గురువారం నాడు ఒక పత్రికా ప్రకటనలో విడుదల చేశారు. జోతి పండాల్ మాట్లాడుతు తీన్మార్ మల్లన్నతో పనిచేయాలని నిర్ణయించు కున్నానన్నారు. కావున బిజెపి పార్టీకి ప్రాథ మిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించరు. నేను రాజకీయాల్లోకి వస్తూనే బిజెపి పార్టీతోనా రాజకీయ భవిష్యత్తును మొదలు పెట్టడం జరిగిందన్నారు. బండి సంజయ్ సోదరీమణి సమక్షంలో అప్పటి కోల్స్ అండ్ మైన్స్ సెంట్రల్ మినిస్టర్ చేతుల మీదుగా కండువా వేసుకోవడం జరి గిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు జహీరాబాద్ నియోజకవర్గం నాయకుల నుండి సెంట్రల్ మినిస్టర్ వరకి నాకు చాలా సపోర్ట్ ఇచ్చారన్నారు. నేను బిజెపి పార్టీని మొదటి నుండి కూడా మన జహీరాబాద్ నియోజకవర్గంలో ఎవరెవరితోనైతే పని చేశానో ఆ అనుభవాలని నేను ఎప్పటికి మర్చిపోలేధన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి కోల్స్ అండ్ మైన్స్ సెంట్రల్ మినిస్టర్ కిషన్ రెడ్డి చాలా సపోర్ట్ చేయడం జరిగిందన్నారు. వారికి నేను చాలా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నేను తల్లిలాగా భావించే డిస్టిక్ ప్రెసిడెంట్ గోదావరి అంజిరెడ్డికి ఎమ్మెల్సీ అంజిరెడ్డికి మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ కి దివంగత భాగారెడ్డి తనయుడైన జైపాల్ రెడ్డికి ఏబీవీపీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ నౌబాద్ జగన్ కి మాజీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డికి మాజీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తికి ఇప్పటి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డికి బద్దం మైపాల్ రెడ్డికి మాజీ మొగుడంపల్లి మండల జడ్పిటిసి మోహన్ రెడ్డికి బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ కి శ్రీనివాస్ గుప్తాకి సుధీర్ బండారికి అశోక్ బెల్చిరికి నేను మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పనిచేసినప్పుడు నాతోటి అసెంబ్లీ కన్వీనర్లుగా పనిచేసిన నరేష్ పాటల్ కి సురేష్ పూరికి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గొల్ల భాస్కర్ కి నాతో కలిసి పనిచేసిన మహిళా మోర్చా అక్కలకు అందరికీ కూడా చాలా ధన్య వాదాలు తెలియజేశారు. నేను ఇంకా ఎవరి దైన పేరు మరచిపోతే వారు నన్ను క్షమిం చాలన్నారు. కానీ యావత్తు బిజెపి కుటుంబా నికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేను పార్టీ మాత్రమే మారడం జరుగుతుంది కానీ బిజెపి కుటుంబ సభ్యులతో నాకున్న అనుబంధానికి ఏమాత్రము మర్చిపోనన్నారు. బిజెపి కుటుంబంలో ఉన్న పెద్దల, కార్యకర్తల సీనియర్ నాయకుల మరియు అక్కల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నారు. నేను నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నందుకు గాను పార్టీ పెద్దల మనసు బాధ పెట్టి ఉంటే నన్ను క్షమించాలన్నారు. ముందు నుంచి ప్రజలకు ఎలాగైతే సేవలు చేస్తున్నానో అలాగే ఇప్పుడు కూడా సేవ చేయడంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ఈ సందర్భంగా ప్రజలకి తెలియజేశారు.

# సెగ్మెంట్ అభివృద్ధి కోసం సీఎం ను కలిసిన ఆవుల

**171 కోట్ల నిధులు మంజూరు కు ముఖ్యమంత్రి సానుకూల స్పందన**

**నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం**

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18 :పదవిలో ఉన్నా లేకున్నా నియోజకవర్గ ప్రజల అభివృద్ది తన లక్ష్య మని సెగ్మెంట్ ఇంచార్జి టి పి సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి ముఖ్యమంత్రికి పలు వినతిపత్రాలు అందజేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను ప్రతిపాదించారు. వాటిలో ప్రధానంగా:మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, అంతారం గ్రామాన్ని కౌడిపల్లి మండలంలో కలపాలని అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గ కేంద్రంలో కోర్టు భవనం, ఆర్డీట, తహసీల్దార్, అగ్రికల్చర్ కార్యాలయాలు నిర్మించాలని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన చిలిప్‌చేడ్, మాసాయిపేట మండల కేంద్రాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఆర్ బి శాఖ కింద రహదారి విస్తరణకు రూ.156 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమైన ప్రతిపాదనలు:1. పిల్లికొట్యాల్ చండి (ఎల్దుర్తి మార్గం) రహదారి (కిమీ 5/4 నుండి 25/5 వరకు) రూ.60 కోట్లు (2) పోతంశెట్టిపల్లి ఎల్దుర్తి తూప్రాన్ రహదారి (కిమీ 0/0 నుండి 18/5 వరకు) రూ.52 కోట్లు (3) చండి కానుకుంట రోడ్డు (కిమీ 0/0 నుండి 1/5 మిస్సింగ్ లింక్) రూ.4 కోట్లు.(4) ధర్మసాగర్ మంగళపర్తి రహదారి (కిమీ 0/0 నుండి 13/250 వరకు) రూ.40 కోట్లు అదే విధంగా పంచాయతీరాజ్ శాఖ కింద రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. వాటిలో హైదరాబాద్ మెదక్ పిడబ్ల్యూ డి రోడ్ నుండి దౌల్తాబాద్ చిట్కుల్ పి డబ్ల్యూ డి రోడ్ (శీలంపల్లి వరకు) కొనంపేట రహదారి అభివృద్ధి,రాజీపేట్ (తిమ్మాపూర్ జాజీ తండా మార్గం) వద్ద హైలెవల్ బ్రీ వంతెన నిర్మాణం, ముచ్చర్ల ఎల్లాపూర్ రహదారి అభివృద్ధి,పిల్లికుంట్ల తండా దౌజా తండా రహదారి, సికింద్లాపూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం రహదారి, సీతారాంపూర్ హె చ్ ఎంబీ పి డబ్ల్యూ డి రోడ్ రహదారి, గుండ్లపల్లి మధిరా నర్సాపూర్ రహదారి,రుస్తుంపేట్ రామచంద్రాపురం రహదారి అభివృద్ధి ప్రతిపాదనలు ఉన్నాయి.అదే విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో హయాంలో ప్రతిపాదించిన పలు రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ అన్ని అభ్యర్థనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఆవుల రాజిరెడ్డికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# అంగన్వాడి ఉపాధ్యానిలకు కి శిక్షణ తరగతులు

**-అంగన్వాడి సూపర్వైజర్ ప్రమీల,పశాంతి**



**కల్హే ర్. 18.సెప్టెంబర్. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలకు చెందిన అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులను మరియు పోషణ పక్వాడి కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలో ట్రెనింగ్ క్లాసెస్ శిక్షణ తరగతులను నిర్వహించుకోవడం జరిగిందన్నారు గర్భిణీ స్త్రీలకు పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు యాప్స్ పైన కూడా మూడు రోజులపాటు ట్రెనింగ్ ఎగ్జామ్స్ కూడా నిర్వహించారు జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

# ఓ సీడ్ పరిశ్రమలో బాల కార్మికులతో పనిచేస్తున్న పరిశ్రమ యజమాన్యం...

**లేబర్ అధికార నిర్లక్ష్యంతోనే బాల కార్మికుల తో పని చేయిస్తున్నారు**

**– బాల కార్మికుల పనితీరుపై లేబర్ అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ కలవకపోవడం విడ్డూరమని పలువురు విమర్శిస్తున్నారు?**



**మనోహరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కల్లకల్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో ఓ ప్రైవేట్ సీడ్ పరిశ్రమలో మహిళా బాల కార్మికులతో పెట్టి చాకిరి పని చేస్తున్నారు. ఈ విషయం గురువారం, ప్రజా జ్యోతి కెమెరాకు చిక్కిరు. లేబర్ అధికారులు తన వంతు వాటా తో మామూళ్ల మత్తులతో నాకేం పట్టింది లే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సీజన్ లేకున్నా వర్షాకాలంలో సీట్ పరిశ్రమలలో మొక్కజొన్న సీట్ పరిశ్రమ మిషన్ ద్వారా విత్తనాలను శుద్ధి చేసి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నారు. కొండాపూర్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, పరిశ్రమలలో బాల కార్మికులు సంబంధిత లేబర్ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తూ మహా ప్రసన్నాలు పుచ్చుకొని మీడియాకు సమాచారం లేకుండా ఎప్పుడు ఏ సమయంలో తనిఖీ చేస్తున్నారో తెలియని దుస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ లేబర్ అధికారులు కార్మికుల పట్ల అశ్రద్ధ వహిస్తూ ఎలాంటి తనిఖీలు చేయకుండా 12 గంటలకు ఆఫీస్కు వచ్చి ఏసీ రూమ్ లో కూర్చొని కొన్ని ఫైలు తనిఖీ చేసి వెళ్తున్నారా తప్ప. చిత్తశుద్ధి లేకుండా బుద్ధి జ్ఞానం లేకుండా లేబర్ అధికారులు చిత్తశుద్ధి లేకుండా జీతాలు తీసుకొని నెలవారి మామూళ్లతో ఇంటికి మామూలు తీసుకెళ్లడంతో కోర్టు గడిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత లేబర్ అధికారులు పరిశ్రమలలో తనిఖీలు చేయకపోతే ఇంటికి పోయేసరికి ఉద్యోగం చేసి భార్య జేబు చూస్తది అమ్మ ఆకలి చూస్తది అన్న విధంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. లేబర్ అధికారులు సోహితప్పి ప్రభుత్వ ఉద్యోగం మానుకొని ఇంటి వద్ద ఉంటే ఎంతో బాగుంటుందని పలువురు ఆరోపిస్తున్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాలల తనిఖీ.
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.
జిల్లా కలెక్టర్. పి. ప్రావీణ్య



**కొండాపూర్ ప్రజా జ్యోతి** విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు.గురువారం మండల కేంద్రమైన కొండాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు.అనంతరం మండలకేంద్రంలోని పిహెచ్ సి ఆరోగ్య కేద్రాన్ని ,ఇందిరమ్మ గృహ నిర్మాణాలను ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భముగా పి హెచ్ సీ ను కలెక్టర్ తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామాలలో జ్వర సర్వే లాంటి కార్యక్రమాలు నిర్వహించడం రీజనల్ వ్యాధులు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కలిగించడం, మురుగునీరు గ్రామాల్లో నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలెక్టర్ ఆదేశించారు.ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. పి హెచ్ సి కాంపౌండ్ వాల్ కు సంబందించిన వివరాలు అడిగితెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తూ నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు . గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది , అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు.ఈ కార్యక్రమలో మండల పరిషత్ అధికారి, వేణు గోపాల్, తహసిల్దార్ అశోక్,, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలో ఉన్న చెరువు కాల్వ పునరుద్ధరణ

ఇరిగేషన్ డిఇ శ్రీకాంత్,ఏఈ అనురాధ



**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 18** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని చెరువు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిండి అలుగు పోయడం జరిగింది. అయితే చెరువు సంబంధించిన కాలువ కబ్జాకు గురి కావడంతో వర్షపు నీరు రోడ్డు పై నుండి వెళ్లడం గమనించిన గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే ఇరిగేషన్ డిఈ మరియు ఏఈ అక్కడికి చేరుకొని సబ్జాకు గురైన కాలువను జెసిబి ద్వారా పునరుద్ధరించడం జరిగింది. ఇందులో భాగంగా డిఈ శ్రీకాంత్ మాట్లాడుతూ చెరువుకు సంబంధించిన కాలువలను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అనురాధ, వర్క్ ఇన్స్పెక్టర్ కిషన్, లస్కర్స్, ఇరిగేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారురి

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

: ప్రిథ్వీరాజ్




**పటాన్‌చెరు/ప్రజాజ్యోతి** : విద్యార్థి జీవితంలో పుస్తకాలతో పాటు క్రీడలు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు,యం డి ఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన 69వ ఎస్ గి ఫ్ ఐ జోనల్ లెవల్ చెస్ టోర్నమెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి పోటీలకు హాజరైన విద్యార్థులను తో కలిశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమైనవి అని ముఖ్యంగా చెస్ వంటి ఆలోచన క్రీడలు ఆలోచనా శక్తిని, క్రమశిక్షణను, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచుతాయి. ఈ వేదిక ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు మరింత ముందుకు రావాలని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ పూర్తి స్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏం.ఈ.ఓ నాగేశ్వరరావు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, వివిధ కాలేజీల పీఈటీలు, క్రీడా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్ళ పై నిల్చొని వర్కర్స్ నిరసన



**మెదక్( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18 :** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వైజ్, కా టినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు గురువారం మెదక్ లోని హాస్టల్ వద్ద మోకాళ్ళ పై నిల్చొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైలీ వేజెస్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు దొడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదేండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించేందుకు ట్రెజరీ లకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచాలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి, జ్యోతి, పెంటమ్మ, రజిత,కిషన్, సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కింగ్స్ 3 ధాబాపై పంచాయతీ అధికారులు చర్యలు మరిచారా.

అధికారులు సిజ్ చేయడం. నిర్వాహకులు ఓపెన్ చేయడం.

అధికారులు అంటే దాబా నిర్వాహకులకు లెక్కలేదా?

దాబా యజమాన్యానికి అధికారులు భయపడుతున్నారా?




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన కింగ్స్ దాబా ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తుందని రెండు నెలలుగా వివిధ వార్తాపత్రికల్లో కథనాలు రాసిన తర్వాత పంచాయతీ కార్యదర్శి మూడు నోటీసులు ఇచ్చిన అనంతరం జిల్లా అధికారులకు నివేదిక పంపగా అక్రమంగా కింగ్స్ ధాబా వ్యాపారం చేస్తుందని తెలుసుకున్న పంచాయతీ జిల్లా మండలాధికారులందరూ కలిసి అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న దాబాను ఒకే నెలలో రెండుసార్లు సిజ్ చేశారు. అధికారులు సిజ్ చేసి 24 గంటలు గడవకముందే దాబా 20 ప్రారంభించి యధావిధిగా అధికారుల ఆదేశాలు పక్కనపెట్టి చట్ట విరుద్ధంగా మాటలు లెక్క చేయని దాబా యజమాన్యంపై జిల్లా కలెక్టర్ తో పాటు పంచాయతీ అధికారులు ఇకపై తిరిగి దాబాను ప్రారంభించకుండా సిజ్ చేయాలి. ఎక్కడైనా చట్ట విరుద్ధంగా అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడ్డట్టయితే సంబంధిత అధికారులు విచారణ చేపట్టి అక్రమాలపై తగు చర్యలు తీసుకుంటారు. కొండాపూర్ మండలం గిర్మాపూర్ శివారులో ఉన్న కింగ్స్ ధాబాకు చట్టాలు, న్యాయాలు, వర్తించవా? లేక సంబంధిత అధికారులు దాబా యజమాన్యానికి భయపడుతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. సిజ్ చేసిన తర్వాత ఎలాంటి పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా తిరిగి ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు అవుతున్నప్పటికీ కొండాపూర్ మండలానికి వెళ్లే పంచాయతీ అధికారులు కూడా అదే దాబా ముందు నుండి వెళ్తారు. దాబా ముందు నుండి అధికారులు వెళ్లేటప్పుడు అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం గమనార్హంగా మారింది. ఎందుకీ మౌనం... ఎన్నాళ్లు ఈ అక్రమ వ్యాపారం...

## దసరా సెలవుల్లో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆటపాటలు సెల్ ఫోన్ లో వాడకంపై జాగ్రత్త. తస్మాసు జాగ్రత్త.

ఎస్. ఐ. మధుసూదన్ రెడ్డి. ఎస్.

**కల్హే ర్.18.సెప్టెంబర్.ట ప్రజా జ్యోతి ః** సంగారెడ్డి జిల్లా కల్హే ర్. మండలంలో కేంద్రంలోని ప్రతి గ్రామం మండలంలోని చెందిన విద్యను చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు పండుగ సెలవులు వస్తున్న సందర్భంగా తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలు ఎక్కడికి వెళు _న్నారు అనేది చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే వర్షాలు పడి కుంటలు చెరువులు నీటి తో నిండి ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోండి స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి కదా అని ఆ చిన్నారుల చేతుల్లో పెడితే గుర్తుతెలియని వ్యక్తులు చాలా పనులు చేస్తుంటారు కదా వారే సైబర్ నేరగాళ్లు ఆ సైబర్ నేరగాళ్లతో తగు జాగ్రత్తలు తీసుకోండి మోస పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఏ ప్రాంతంలో ఉంటున్నారు సరైన స్నేహితులతో ఉంటున్నారా లేక కొత్తవారు ఎవరైనా ఉన్నారా. ఇక బైక్ షికార్లు చేస్తున్నారా మనకు దగ్గరలో ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు భారీ వర్షంతో నీటితో నిండి ఉన్నది దాని సందర్శించనానికి వెళ్లి ఈ దినడం గాని సెల్ఫీలు దిగడం గాని వంటి సరిలు చేస్తున్నారా వంటి అంశాలపై నీ తల్లిదండ్రులు నీగా ఉంచగలరని ఏమైనా అనుమానాలు వస్తే వెనువెంటనే పోలీసువారి విజ్ఞప్తి చేయగలరు.




ఎస్సై మధుసూదన్ రెడ్డి సంగారెడ్డి జిల్లా కల్హే ర్ పోలీస్ స్టేషన్ సంప్రదించి పరిశీలించగలడానికి ముందుంది పోలీసు వ్యవస్థ

## యూరియా కొరకు రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు

జిల్లా వ్యవసాయాధికారి డా " శివప్రసాద్ .

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తాం.



**సంగారెడ్డి , సెప్టెంబర్ 18 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి డా " శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో యూరియా సరఫరా జరుగుతున్న తీరుపై వ్యవసాయ శాఖ అధికారులు, పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు . జిల్లా లో 38873 మెట్రిక్ టన్నుల యూరియాకి ఇప్పటివరకు 31111 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయినట్లు ఆయన తెలిపారు.మండలాలలో 514 మెట్రిక్ టన్నుల యూరియా డీలర్ల వద్ద నిల్వ ఉండగా, మార్కుఫైడ్ శాఖ వద్ద బఫర్ స్టాక్ యూరియా 333 ఉన్నట్లు తెలిపారు. జిల్లాకు 6912 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావాల్సి ఉందన్నారు. ఈ నెల ఆఖరి వరకు యూరియా సరఫరా అవుతుందని తెలిపారు. రైతులకు జిల్లాలోని అన్ని వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రైతులకు టోకెన్లు అందజేసి యూరియా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. టోకెన్లు తీసుకున్న రైతులకు మాత్రమే డీలర్లు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

## జాతీయ భావం సేవ పట్ల అవగాహనా కలుగుతుంది

జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్

పోతంశెట్టిపల్లి పాఠశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు




**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18 :** ఎన్ఎస్ఎస్ వల్ల కలిగే ప్రయోజనాలు జాతీయ భావము సేవ పట్ల అవగాహన కలుగుతుందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ స్పష్టం చేశారు. మండలంలోని పోతంశెట్టిపల్లి పాఠశాలలో నేషనల్ సర్వీస్ స్కీం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ మహేందర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ప్రయోజనాన్ని ఉచిత సేవ కోసం అవగాహన కలుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వల్ల జరిగే కార్యక్రమాల ప్రయోజనాల గురించి విద్యార్థులకు జిల్లా అడిషనల్ ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఏడు రోజులపాటు శిబిరంలో విద్యార్థులకు కావలసిన ప్రయోగాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రాజేష్, దుర్గ ప్రసాద్, కారోబార్ దుర్గయ్య , పాఠశాల ఉపాధ్యాయు లు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన టెక్నాలజీతో పోటీపడుతూ ఫోటోగ్రాఫర్లను చైతన్య పరుస్తాం

ప్రమాణ స్వీకారోత్సవంలో మండల అధ్యక్షులు సురేందర్



**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 18 :** ప్రస్తుత నూతన టెక్నాలజీ తో పోటీ పడుతూ ఎప్పటికప్పుడు ఫోటో ఎక్స్పో లను, వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి ఫోటో గ్రాఫర్స్ ను చైతన్య పరుస్తామని మెదక్ మండల అధ్యక్షులు పి.సురేందర్ తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలో స్థానిక టి. యన్. జీ. వో భవన్ లో మెదక్ మండల ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-2028 నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లను జిల్లా అధ్యక్షుడు కంచి ఆనంద్ ప్రమాణం చేయించారు.ప్రధాన ఘనంగా నిర్వహించారు.మొదటగా ఫోటో కెమెరా సృష్టి కర్త లూయిస్ డాగుర్రే చిత్రాపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెదక్ మండల అధ్యక్షులు పి.సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ప్రవేశపెట్టిన కుటుంభ భరోసా పథకంలో ప్రతి ఒక్క ఫోటో గ్రాఫర్ చేరాలని ఏదైనా ప్రమాదం జరుగుతే ఈ పథకం ద్వారా భాధిత కుటుంబానికి తగు సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. మండలం లోని ప్రతి ఫోటో గ్రాఫర్స్ యొక్క సమస్యలను వెనువెంటనే పరిష్కరించు టకు ఎల్లప్పుడు తన వంతు కృషి చేయడం జరుగుతుంది అని మనం అంటే సంఘం సంఘం అంటే మనం అని అన్నారు. హైదరాబాద్ లో రేపటి నుండి మూడు రోజుల పాటు జరిగే ఫోటో ఎక్స్పో ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి కూచన శ్రీధర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, ఎన్నికల కమిటీ సభ్యులు నవ్య రామకృష్ణ, బాలాజీ ఫోటో స్టూడియో రామకృష్ణ,మండల ఫోటో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సాగులోని మెలుకువలకు అవగాహన

ఏఆర్ఎస్ శాస్త్రవేత్త లక్ష్మణ్
నానో యూరియాతో మేలు
వ్యవసాయ అధికారిని దీపిక

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రైతన్నలు అధిక దిగుబడి సాధించేందుకు పంట సాగులోని మెలుకువలను ఏఆర్ఎస్ నత్నాయపల్లి శాస్త్రవేత్త లక్ష్మణ్ రైతులకు వివరించి, తగిన సూచనలు చేశారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు పెంటేష్ 1010 వరి దీపిక, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి, తేజస్వినితో కలిసి గురువారం పరిశీలించారు. శాస్త్రవేత లక్ష్మణ్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఎంపిక, కలుపు నివారణ, చీడపురుగుల నియంత్రణ వంటి మెలకువలను పాటించాలనీ అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ అధికారి దీపికా మాట్లాడుతూ



నానో యూరియాతో రైతులకు మేలు జరుగుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి, పచ్చదనం చురుకైన పెరుగుదల పంట అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. బిటియం హరిత, గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

# పండగ వేల ఆఫర్స్ వల్ల మోసపోవద్దు

రాయికోడ్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) మండల ప్రజలు ఆన్లైన్ ఆఫర్లతో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి ఆఫర్ డిస్కౌంట్ లింక్స్ మరియు ఏపీకే ఫైల్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయొద్దని అన్నారు. అలాంటి లింక్స్ ఫార్వర్డ్ చేయొద్దన్నారు. ఈ కెవైసీ, ఏపీకే లేదా ఇతర ఏపీకే ఫైల్ లాంటి ఓపెన్ చేస్తే మీ ఫోను హ్యాక్ అవుతుందని కావున ఎవరైనా మోసపూరిత లింక్స్ లేదా అటువంటి గమనించి వెంటనే 1930 కాల్ కు చేయాలని సూచించారు.




# గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులను అరికట్టాలి

:సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్

కొమురవెల్లి, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి): కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాలలో సీజనల్ వ్యాధులు విస్తరిస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ తెలిపారు. గురువారం రోజు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మండలంలో ప్రతిరోజూ కురుస్తున్న వర్షాల వలన వీధులన్నీ చెత్తాచెదారం, గడ్డి, బురదతో నిండిపోతున్నాయి. దాంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి చేశారు. ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి, తగిన మెడిసిన్ అందించేందుకు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, గ్రామాల వీధులలో దోమల నివారణ మందులు పిచికారి చేయాలని, గడ్డిపై గడ్డి మందు స్ప్రే



చేయాలని, బురద ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు తాడూరి మల్లేశం, నాయకులు సార్ల యాదయ్య, తాడూరి నరేష్, ఆరుట్ల రవీందర్, కనుగుల రాజు, తాడూరి భరత్ కుమార్, కర్రోల రాకేష్, చింతల ఇంద్రుడు, శ్రావణ చారి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కొండి లక్ష్మి కుటుంబాన్ని ఆదుకుందాం..!

- నేడు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాక..!
- దళిత నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలి
- మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండి స్వామి పిలుపు

దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి) దళిత మహిళ ఆత్మహత్యకు కారణమైన విషయాన్ని తెలుసుకోవటానికి నేడు అనగా శుక్రవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రానున్నట్లు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేగుంట మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్రవంతి ఒక దళిత మహిళ పైన తప్పుడు కేసు నమోదు చేయడం వల్ల దళిత మహిళ కొండే లక్ష్మి ఆత్మహత్య గురైంది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వారి కుటుంబాన్ని పరామర్శించడానికి పోలంపల్లి గ్రామానికి రావడం జరుగుతుందని, దళిత బిడ్డలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు



# అంతర పంటలతో లాభాలు

-రైతులే బ్రాండ్ అంబాసిడర్లు
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి) : అయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు వేసుకోవడం రైతులకు అధిక లాభాలను అందిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఇటీవల అశ్వరావుపేటకు వెళ్లి అయిల్ ఫామ్ తోటలలో కోకో, వక్క పంటలను పరిశీలించిన రైతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయిల్ ఫామ్ సాగు నాలుగు సంవత్సరాల్లోనే మంచి ఫలితాలు ఇస్తోందని, రైతులు ప్రత్యక్షంగా లాభాలను పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రైతులే అయిల్ ఫామ్ సాగుకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి మరికొంతమందికి అవగాహన కల్పించాలని సూచించారు.అయిల్ ఫామ్ తోటల్లో కోకో సాగుకు ఎకరానికి 12 వేల రాయితీతో పాటు అదనంగా 80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. ఇది రైతులకు ఎంతో లాభదాయకమని, అంతర పంట సాగు ఆయిల్ ఫామ్ అభివృద్ధికి మరో ముందడుగని అన్నారు. కేంద్రం ఇంపోర్ట్ డ్యూటీని ఇరవై ఎనిమిది శాతం నుండి పద్దెనిమిది శాతంకు తగ్గించిందని విమర్శిస్తూ, దీని పై బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. రైతుల మేలు కోసం ఆయిల్ ఫామ్ సాగు విస్తరణపై ఎల్లప్పుడూ తన



సహకారం ఉంటుందని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

.......పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణరెడ్డి

తొగుట సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి): నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణరెడ్డి హామీ ఇచ్చారు. తొగుట మండలం గుడికందుల గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం బాధితునికి అందజేశారు. గుడికందుల గ్రామానికి చెందిన ముంద్రాతి సంజయ్ కు 13 వేల అయిదు వందల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని, ఆపదలో ఉన్న వారికి ఆసరాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పాక రాజు, చింత బైరారెడ్డి, రాజంరెడ్డి గారి అనిల్ రెడ్డి, పైర బీరయ్య, మంకని ఎల్లయ్య, పులి బిరయ్య, వాసురి నరేష్, వాసూరి పర్షయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలి

......డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్ను శ్రీనివాస్ రావు

తెలంగాణ నూతన విద్యా విధానం విద్యార్థుల భవిష్యత్ కు ఆశాకిరణం

మారుతున్న సాంకేతికతకు తగ్గట్టు పాఠ్యాంశాలు రూపొందించాలి

స్కిల్ యూనివర్సిటీలతో విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి



**తొగుట సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** నేటి తరం ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెన్ను శ్రీనివాస్ రావు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యార్థుల నైపుణ్యాలు పెంచి వారి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తీసుకొంటున్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన విద్యావవస్థ పైన తీసుకొన్న నిర్ణయం తెలంగాణ విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసే విధంగా ఒక ముందడుగు పడిందని, ఈ నిర్ణయం దేశ విద్యా వ్యవస్థకు ఒక మైలురాయిగా మిగులుతుందన్నారు. ఒక ఇంజనీరింగ్ నిపుణుడిగా ప్రభుత్వ నిర్మాణ రంగంలో ఉన్న తాను గత కొద్ది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలోని ఎన్నో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ లో భాగంగా వారికి ఇంజనీరింగ్ విభాగానికి సంబందించి ముఖ్యమైన విషయాలు వారితో పంచుకోవడం జరిగిందని, దేశ విదేశాల ప్రతినిధులతో ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రస్తుత పరిస్థితులు బావి అవసరాలపై చర్చించే అవకాశం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మన రాష్ట్ర విద్యార్థులను గమనించిన దాన్ని బట్టి డిజిటల్ మీడియా ఇంతగా అభివృద్ధి చెందిన ఈ తరుణంలో కూడా చాలా మంది విద్యార్థులకు బేసిక్ ఇంజనీరింగ్ విషయాలపైన కూడా పట్టులేకపోవడం చాలా అవేదన కలుగుతుందన్నారు. వేగంగా మారుతున్న టెక్నాలజీకి ప్రస్తుతం ఉన్న పాఠ్యాంశాలకు మధ్య ఉన్న వ్యత్యాసం వల్ల ఏటా లక్షల మంది పట్టభద్రులు డిగ్రీ పట్టాలతో వస్తున్నా అందులో పది శాతం మంది విద్యార్థులు కూడా ఇండస్ట్రీ అవసరాలకు తగినట్టుగా సాంకేతిక నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు. ఉద్యోగాలు రాకపోవడంతో యువతలో చాలా మంది నిరాశ నిస్పృహలతో డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను ఛిద్రం చేసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో ఈ పరిణామం దేశ భవిష్యత్ కు అపారమైన నష్టాన్ని కలిగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కరికులంకు ప్రస్తుత ఇండస్ట్రీ మరియు టెక్నాలజీకి ఉన్న దూరం వల్ల సెమీ కండక్టర్, ఈవీ బాటరీ టెక్నాలజీ, డిఫెన్స్ సిస్టమ్స్ లాంటి ఎన్నో రంగాలలో అవసరమైన సాంకేతికత మరియు నిపుణుల కొరత ఎదుర్కొంటున్నామని, రాబోయే రోజులలో ఇది మరింత పెరిగి ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితులు తప్పనిసరి చేస్తున్నాయన్నారు. ఇటీవల కాలంలో జరిగిన యుద్ధ సమయంలో కూడా ఇజ్రాయెల్ లాంటి అతి చిన్న దేశం నుండి కాకుండా ఇతర దేశాలనుండి డిఫెన్స్ టెక్నాలజీ , ఆధునిక డ్రోన్స్ లో సహాయం తీసుకివలసి వచ్చిందని, రాబోయే రోజులలో ప్రపంచాన్ని శాసించేది సైన్స్ అండ్ టెక్నాలజీ, నైపుణ్యం కలిగిన యువతే నని, గత పదేళ్లలో స్మార్ట్ ఫోన్స్ రంగంలో వచ్చిన వినూత్నమైన విప్లవాత్మక మార్పులను చూసామని, రాబోయే పదేళ్లలో ఈవీ కార్లు , డ్రోన్స్ లాంటి ఆధునిక డిఫెన్స్ రంగాలలో ప్రపంచ దేశాలతో పోటీని తట్టుకోవాలంటే మన రాష్ట్ర యువతను మారుతున్న ఇండస్ట్రీకి తగినట్టు సన్నద్ధం చెయ్యాల్సిన అవసరం ఎంతో ఉందని, దానికోసం ప్రస్తుత విద్యావ్యవస్థను ఆధునికీకరించాల్సిన అవశ్యకత ఎంతైనా వుందన్నారు. ఒకవైపు చెస్ లో ప్రపంచంలోనే గొప్ప మేధస్సు కలిగిన క్రీడాకారులు మన దేశంలో ఉన్నప్పటికీ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు మాన్యుఫాక్చరింగ్ రంగాలలో మనదేశం ఎంతో వెనుకబడి ఉందంటే దానికి కారణం విద్యార్థులకు సరైన ప్లాట్ ఫారమ్ లేకపోవడమేనన్నారు. భారత దేశంలో అన్ని రాష్ట్రాల వ్యవస్థలు తక్షణమే అమలు చేయవలసిన అతి ముఖ్యమైన పని ఏదిఅయినా ఉందంటే అది నూతన విద్యావవస్థే అన్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీస్ ద్వారా విద్యార్థులను ఇండస్ట్రీకి తగిన నైపుణ్య శిక్షణతో పాటు సత్వర ఉపాది అవకాశాలు కలిగించడమే కాకుండా మాదక ద్రవ్యాలు విద్యార్థుల దరి దాపులలోకి కూడా రాకుండా ఈగల్ లాంటి పటిష్టమైన వ్యవస్థను తెచ్చిన చర్యలను రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. టిక్ టాక్ వీడియోలు చేస్తూ పక్కా దారి పడుతున్న యువతను క్రీడల వైపు మళ్లించే విధంగా తీసుకొచ్చిన క్రీడా పాలసీతో నేడు తెలంగాణ లోని ప్రతి విద్యార్థి తమ ప్రతిభను వెలికితీసేలా చేపట్టిన కార్యాచరణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుంది




సిద్దిపేట, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి): మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ అన్నారు. సిద్దిపేటలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. వెంకట్ పార్టీ కార్యకర్తలతో కలిసి పాత బస్టాండ్ పరిసరాల్లో రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014 ఆగస్ట్ 15న ఎర్రకోట నుంచి ప్రధాని ప్రకటించిన స్వచ్ఛభారత్ మిషన్ దేశంలో ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో విప్లవానికి నాంది పలికిందన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్రం ప్రోత్సాహం, నిధులు అందించిందని గుర్తు చేశారు.పట్టణ ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా సిద్దిపేట ప్రగతికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాసనిగొట్టు సంతోష్, కొంగర పవన్, వెంకట్ రావు యాదవ్ రావు, సుతారి కార్తీక్, పాము పడిగె వేణు, అరిగె యాదగిరి, గంధం కర్ణాకర్, మహేందర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు బుధవారం రాత్రి పదకొండు గంటలకు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. దాడిలో ఇరవై వేల ఒక వంద యాభై మూడు రూపాయలు నగదు, ఏడు మొబైల్ ఫోన్లు, నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు గ్రామాలు, పట్టణాలు, ఫాం హౌస్‌లు లేదా బహిరంగ ప్రదేశాలలో జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే 8712667445, 8712667446, 8712667447 నంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పరిశుభ్రతను పాటించడం ప్రతి విద్యార్థి బాధ్యత

చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్

చందాపూర్ గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



**తొగుట సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి విద్యార్థి పరిశుభ్రత పట్ల బాధ్యత తీసుకోవాలని చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ విద్యార్థులకు సూచించారు. సిద్దిపేట జిల్లా తొగుట మండలం చందాపూర్ గ్రామం లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం జరుపబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పచ్చదనం పరిశుభ్రత శ్రమదానం ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం పనిచేయాలని, తాను చెత్త వేయనని, ఇతరులను చెత్త వెయనివ్వనని ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన కూడళ్లు ప్రజా స్థలాలు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి ప్రాంతాల్లో చెత్త తొలగింపు, శ్రమదానం చేయడం, చెట్లు నాటడం, పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత గ్రామాలు, ఉచిత శ్రమదానం చేయడం పై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం తొగుట కౌన్సిలర్ బి.స్వామి, ఎ.శ్రీనివాస్, ఏ.స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అలుగు పారుతున్న రాజగోపాలపేట పెద్ద చెరువు



మూడేళ్ల తరువాత నీరు చేరడంతో రైతుల్లో ఆనందం





**నంగునూరు, సెప్టెంబరు 18 ప్రజా జ్యోతి** నంగునూరు మండల పరిధి లోని రాజగోపాలపేట గ్రామంలో ని పెద్ద చెరువు అలుగు పారుతోంది. సిద్ధిపేట నియోజక వర్గంలోని అత్యంత పెద్ద చెరువుల్లో ఒకటైన రాజగోపాలపేట పెద్ద చెరువు మూడేళ్ల తర్వాత పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. మూడేళ్ల తర్వాత చెరువు అలుగు పారుతుండటంతో ఈ ప్రాంత రైతుల్లో ఆనందం నెలకొంది. రెండేళ్ల వరకు సాగునీటికి కొరత ఉండదనే నానుడి ఉంది. ఈ ప్రాంతంలో కరవు పరిస్థితులను 1998లో అధ్యయనం చేసిన అప్పటి రవాణా శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో సిద్ధిపేట కోమటి చెరువు మత్తడి నుంచి మందపల్లి వాగు ద్వారా వెళుతున్న నీటిని మిట్టపల్లి చెరువులోకి తరలించేందుకు నర్సాపూర్, రంగధాంపల్లి, మిట్టపల్లి, ముంద్రాయి గ్రామాల్లోని చెరువులను కలుపుతూ రాజగోపాలపేట పెద్ద చెరువులోకి కట్టు కాలువను తవ్వించారు. ఈ అప్పటి నుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు చెరువు నిండింది. ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వరద వచ్చి చేయడంలో రాజగోపాలపేట చెరువులోకి నీరు చేరడంతో చెరువు నిండుకుండలా మారింది. వరద వచ్చి చేరుతుండటంతో గురువారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. దీంతో ఈ ప్రాంత రైతులు చెరువు వద్దకు వచ్చి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# బస్వాపూర్ లో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్

**గజ్వేల్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)** జగదేవ్ పూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామం గుండా హనుమంత్ రెడ్డి భూమిలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో భాగంగా ఆరు ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు డ్రిప్పు 80 నుండి 100 శాతం వరకు, మొక్కలపై 90 శాతం సబ్సిడీ ఇస్తుందని, అలాగే మొక్కలు నాటిన 4 సంవత్సరాలు వరకు ఎకరానికి సంవత్సరంకు రూ.4200 అంతర పంటలకు ఎరువులకు రైతుల అకౌంట్లో జమ చేస్తుందని తెలిపారు. ఇప్పటికే మండలంలో 570 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారని, ఇంకా ఆసక్తి ఉన్న రైతులు ఈ ఆయిల్ పామ్ తోటలను పెట్టి అదికాదాయం పొందాలని కోరారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీలను ఉపయోగించుకుని ఆయిల్ పామ్ తోటలను వేసుకొని నాలుగు సంవత్సరాలు వరకు అంతర పంటలు సాగు చేసుకుని ఆదాయం తీసుకోవచ్చని, ఆయిల్




పామ్ సాగుపై ఎలాంటి సందేహాలు ఉన్న ఉద్యాన, వ్యవసాయ ఆయిల్ ఫెడ్ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు భాను ప్రకాష్, కిరణ్, కృష్ణమూర్తి, సాయి ప్రసన్న ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ రైతులు హనుమంత్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సారథ్యంలో అభివృద్ధిలో దేశం పరుగులు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** భారత ప్రధాని మోదీ సారథ్యంలో అభివృద్ధిలో దేశం పరుగులు పెడుతుందని సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్ అన్నారు. రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో గ్రంథాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సేవా పక్వాడ్ లో భాగంగా, భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి 75వ జన్మదినం సందర్భంగా చేపట్టబడిందని తెలిపారు. ఈ కార్యక్రమములో ముతినేని రాజు, మండల ఉపాధ్యక్షుడు నవీన్, జిల్లా నాయకులు బైతి తిరుపతి, రమేష్ గౌడ్, బైతి చింటూ, శ్రీనివాస్ గౌడ్, కార్తీక్, రాజశేఖర్, వేణు గౌడ్, వెంకటేష్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**తొగుట సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** తొగుట మండల కేంద్రంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది పారిశుధ్య కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని వైద్యాధికారి రాధాకిష. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశు భ్రత కు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు సక్రమంగా విధులు నిర్వర్తించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ శ్యామల, ఆరోగ్య కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నిరుపేద మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూరు సెప్టెంబరు 18 ప్రజా జ్యోతి** నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పంగ మహేందర్ తల్లి పంగ లచ్చవ్వ ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మహేందర్ తో కలిసి 2002-03 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అండగా నిలిచారు. ఆపదలో ఉన్న తోటి మిత్రుడికి రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం సంచిని గురువారం అంద జేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చామంతుల నర్సింలు, గంగరబోయిన రాజుబాబు,అచ్చిన రవి, అచ్చిన హరికిషన్, బొంగు బాలరాజు, బచ్చన్నపేట శ్రీనివాస్, చిట్యాల రవికాంత్, కదారి యాదిరెడ్డి, కోరంపల్లి రజినీకర్ రెడ్డి, పాకాల భాస్కర్, పిల్లి రాజు, బండారి నిశాంత్ రెడ్డి, గుండా శ్రీనివాస్, బండారి దిలీప్ రెడ్డి, పాలేపు శ్రీనివాస్ గౌడ్, భీంరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య



**కొండపాక సెప్టెంబర్ 18.... ప్రజా జ్యోతి....** ప్రేమించిన అబ్బాయితో పెళ్లి చేయలేదని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని దమ్మకపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుజరాతి చంద్రయ్య కూతురు రజిత క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. విద్యాభ్యాసం కొనసాగిస్తున్న రజితబంధువుల అబ్బాయిని ప్రేమించానని చెప్పడంతో విద్య పూర్తి చేసుకున్న తర్వాత వివాహం చేసుకోవాలని తల్లిదండ్రులు చెప్పారు. సరే అని ఒప్పుకున్న రజిత నిన్న సాయంత్రం ఇంటిలో పురుగుల మందు తాగింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు కుకునూరు పల్లి పోలీసులు తెలిపారు.

# కుల ఐక్యతను దెబ్బతీసే కుట్రలను సహించం

వెంకటాపూర్ కురుమ సంఘం నాయకులు



**సిద్దిపేట రూరల్,సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** స్వార్థ రాజకీయాల కోసం కులాన్ని విడగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ వెంకటాపూర్ కురుమ కులస్తులు ఆరోపించారు.సిద్ధిపేట రూరల్ మండలం వెంకటాపూర్‌లో గురువారం కురుమ కులస్తులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాది కులం తరపున సుమారు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, బీరప్ప దేవాలయాన్ని అంగరంగ వైభవంగా నిర్మించినట్లు తెలిపారు. దేవాలయ నిర్వహణ కోసం ఆ భూమిని లీజుకు తీసుకున్న కోటగిరి ఆంజనేయులు లీజు డబ్బులు చెల్లించకపోగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ్డాడని అన్నారు. లీజు రద్దు చేసిన అనంతరం అతడు, కొంతమంది రాజకీయ నాయకుల సహకారంతో కోర్టు నుండి నోటీసులు పంపించడం ద్వారా కుల ఐక్యతను దెబ్బతీసే కుట్రలు చేస్తున్నారు అని విమర్శించారు. ఒక వ్యక్తి కోసం అరవై మందికి పైగా కులస్తులను తరచుగా పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం ఇబ్బందిగా మారిందని, ఇప్పటికైనా ఇలాంటి కుట్రలను మానుకోవాలని హెచ్చరించారు. లేకపోతే కులస్తులంతా ఏకమై నిరసనకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు కోటగిరి ఎల్లయ్య, నాయకులు బట్ట ప్రభాకర్, కోటగిరి ప్రభాకర్, పులి సత్తయ్య, బట్ట కనకయ్య, బట్ట చిన్న కనకయ్య, కోటగిరి కనకయ్య, బంతి స్వామి, ఏంటి స్వామి, పులి చంద్రం, శ్రీకాంత్, పోతుగంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

....వైద్యాధికారి డాక్టర్ సమీనాసుల్తానా



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 18, ( ప్రజా జ్యోతి ) :** కీటక జనిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సమీనాసుల్తానా సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వర్షాకాలంలో ఎక్కువగా ఈగలు, దోమల ఉత్పత్తి పెరగడం వల్ల అధిక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని చెప్పారు. మన నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఇలాంటి వ్యాధుల నియంత్రణ మన చేతుల్లోనే ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ముఖ్యంగా ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీటి పాత కుండల్లో వర్షపు నీరు చేరకుండా ఉండాలని చెప్పారు. వీటిల్లోనే ప్రాణాంతకమైన డెంగీ కారకమైన దోమలు పుట్టి పెరిగి కాటు వేస్తాయని వివరించారు. ఈ దోమ కాటు వల్ల విపరీతమైన జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్ లెట్స్ సంఖ్య తగ్గిపోయి ప్రాణాపాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. లక్షణాలు కనబడిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలకు అనుగుణంగా చికిత్స తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సి.హెచ్.ఓ. లింగమూర్తి, పి.హెచ్.సి. సిబ్బంది అనురాధ, నఫీసా, స్వప్న, రవీందర్, భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాల నుండి 46 మంది పారిశుధ్య కార్మికులు హాజరుకాగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

# కొత్త పెన్షన్లను మంజూరు చేయాలి

-వి హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ నియామకం



**సిద్దిపేట, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి):**కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం పేదవర్గాలను మోసం చేస్తుందని ఎంఎస్పి జాతీయ నాయకుడు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంద కుమార్ మాదిగ, ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెఆర్ భవన్‌లో వి హెచ్ పి ఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో పెన్షన్లు పెంపు చేస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని విమర్శించారు. ఈ నెల ఇరవైన గ్రామ పంచాయితీ స్థాయిలో మహాధర్నాలు నిర్వహిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ రెండో వారంలో నలభైదు లక్షల పెన్షన్ దారులతో చలో హైదరాబాద్ మహాగర్జన సభ నిర్వహించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిద్దిపేట జిల్లా వి హెచ్ పి ఎస్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా ముక్కపల్లి కనకరాజు మహిళా జిల్లా అధ్యక్షురాలుగా గుగులోతు రాజేశ్వరి, అధికార ప్రతినిధిగా కెమ్మసారం అశోక్, ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా అరికెల సత్తయ్య, మోటమ్ గణేష్, భూమా దేవదానం జిల్లా కార్యదర్శిగా దబ్బెట యాదగిరి, సహాయ కార్యదర్శులుగా వజ్జేపల్లి రాజేశ్వరరావు, ఎం.డి. షాదుల్ కోశాధికారిగా మేకోజు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బొమ్మ మల్లిక, కర్నేకంటి పుష్ప, తీగుల్ ఆంజనేయులు, బ్యాగరి పెంటయ్య, గోట్టిపర్తి సురేష్ గౌడ్, దుంబాల వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చిట్యాల సంపత్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రతినిధి చుంచు రమేష్ మాదిగ, పెండల సమ్మయ్య, జింక యాదగిరి, జెన్నేరవి మాదిగ, మేడ్చటి శ్రీనివాస్, రాజమౌళి, కుర్ర ఎల్లం ప్రభాకర్, పోచయ్య, బైరోజు నరేష్, రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్ పెద్ద చెరువుకు కాలువను ఏర్పాటు చేయాలి

సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**గజ్వేల్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పెద్ద చెరువు మత్తడికి అనుకూలంగా మత్తడి నుండి బ్రిడ్జి వరకు ప్రత్యేక కాలువ నిర్మాణం ఏర్పాటు చెయ్యాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత నెల రోజుల కాలంలో సుమారు నాలుగైదు సార్లు పెద్ద చెరువు నిండి మత్తడి రావడంతో ప్రజ్ఞాపూర్ కాలనీలతోపాటు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రహదారి మీద నుండి నీరు వెళ్లడం వల్ల కాలనీ వాళ్లతో పాటు, వివిధ అవసరాల రీత్య రోడ్డుపైన వెళ్తున్న వారికి తీవ్రమైన సౌకర్యం ఏర్పడుతుంది. ప్రమాదాలు జరుగుతున్నాయి. మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కాలువను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డును రవాణా సదుపాయానికి అనుకూలంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగారెడ్డి బండ్ల స్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

-బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమారెడ్డి



**సిద్దిపేట,సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):-** విద్యార్థులు చదువులో చురుకుగా ఉండి దేశం పట్ల సమాజం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ భవిష్యత్తులో భావి భారతదేశానికి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమారెడ్డి అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో తడకపల్లి లోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో వికసిత భారత్, ఆపరేషన్ సింధూర్ అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దేందుకు నేటి విద్యార్థులే భావిభారత పౌరులుగా దేశానికి సేవలు అందించాలని, ప్రధాని మోడీ గారి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ప్రతి విద్యార్థి దేశం పట్ల అవగాహన పెంచుకోవాలని, దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, శత్రు దేశాలు భారత్ పై పన్నుతున్న పన్నాగాలు త్రిప్పి కొట్టడానికి తీసుకోవాల్సిన చర్యలు, దేశ రక్షణ భవిష్యత్తు భారతదేశానికి మీరే దిక్సూచిగా మారాలని అన్నారు.

ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానాచార్యులు నవీన్ తో కలిసి బహుమతులు అందజేశారు.


ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా నాయకురాలు వినోద, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

**-బ్యాంక్ అధికారుల వేధింపుల పై ఆగ్రహం**

**-బీసీవై నాయకులు చక్రధర్ గౌడ్**

**చిన్నకోడూరు,సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):-** రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పోరాటం ఉంటుందని బి సి వై రాష్ట్ర నాయకులు చక్రధర్ గౌడ్ అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా నిలుస్తానన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో రైతుల పంట రుణాల రెన్యువల్ విషయంలో, రైతులు తీసుకున్న క్రాప్ లోన్ అసలు , ఇంట్రెస్ట్ పైసలు కట్టాలంటూ బ్యాంక్ సిబ్బంది, కొంత మంది దళారులు కలిసి వేధింపులకు గురిచేస్తున్నారన్న విషయాన్ని చిన్నకోడూరు రైతులు బిసివై పార్టీ తెలంగాణ రాష్ట నాయకులు చక్రధర్ గౌడ్ గారి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం నాడు చక్రధర్ గౌడ్ గారు సదరు బ్యాంక్ మేనేజర్ ను ఇట్టి విషయమై నిలదీయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయ్యము అని బ్యాంక్ సిబ్బంది చెప్పడంతో అధైర్య పడొద్దు



అండగా ఉంటానని రైతులకు భరోసానిచ్చారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన వారి పక్షాన పోరాడుతానని, రైతాంగానికి అండగా ఉంటానని చక్రధర్ గౌడ్ హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయులకు తరగని ఆస్తి విద్యార్థులే



**-జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి**

**చిన్నకోడూరు, సెప్టెంబరు 18(ప్రజాజ్యోతి):-**ఉపాధ్యాయులకు తమ ఉద్యోగ జీవితంలో తరగని ఆస్తి వారి వద్ద చదువుకున్న విద్యార్థులేనని సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ షరీఫ్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం గురువారం జరిగింది. ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు యాంసాని వెంకట సురేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరుకు వారి ఉద్యోగ విరమణ సమావేశానికి హాజరయ్యే పూర్వ విద్యార్థులే నిదర్శనంగా నిలుస్తారన్నారు. అబ్దుల్లా షరీఫ్ తన ఉద్యోగ జీవితంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేశారని చెప్పారు. రామంచ పాఠశాలను నాలుగు సార్లు సందర్శించానని చెప్పారు. ఒక తరగతిలో శతశాతం పిల్లలు విద్యా ప్రమాణాలు సాధించడం అభినందనీయమన్నారు. రామంచ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి తొంభై శాతం తల్లిదండ్రులు సమావేశానికి రావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు ముప్పైఆరు సంవత్సరాల పాటు బంగారు బాట వేసిన షరీఫ్ ను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు మాత్రమే సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. పేద పిల్లలు చదివే విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ మంచి విద్యార్థులను తయారు చేయడంలో షరీఫ్ బృందం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రులు చేయూత ఇవ్వాలని కోరారు. టీ ఎన్ జీ వో అసోసియేషన్ జిల్లా కోశాధికారి అశ్వక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి షరీఫ్ చేసిన కృషి గొప్పది అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన అబ్దుల్లా షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూరెళ్ళి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ బ్రహ్మం, చిన్నకోడూరు మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి, తిరుపతి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్మయ్య, సత్తవ్వ, షౌకత్ ఆలీ, సముద్రాల శ్రీనివాస్, గుండా వేణుగోపాల్, గౌసోద్దీన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు వరప్రసాద్, యాదయ్య, సునీత, నాగమణి, అబేదా బేగం, వాణి, స్వరూప, రామిని భాస్కర్, గంగాభవాని, కత్తి మల్లయ్య, నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## పోషణ మాసం.ఆరోగ్య రక్షణే లక్ష్యం


**ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ .**



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి** పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు.మండల పరిధిలోని ముబారాస్ పూర్ గ్రామంలో రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు కిశోర బాలికలు, పిల్లలు బరువు ,ఎత్తు చూసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని కుటుంబాలు వీటిని అందిపుచ్చుకోవడం లేదు. కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందించనున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, అంగన్వాడి టీచర్ వసంత తదితరులున్నారు.

## పోషణ మాసం.ఆరోగ్య రక్షణే లక్ష్యం

**ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ .**



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి** పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ అన్నారు.మండల పరిధిలోని ముబారాస్ పూర్ గ్రామంలో రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తరువాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు చేకూరుతుందని ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు కిశోర బాలికలు, పిల్లలు బరువు ,ఎత్తు చూసి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నామన్నారు. అయినప్పటికీ కొన్ని కుటుంబాలు వీటిని అందిపుచ్చుకోవడం లేదు. కొందరు తల్లిదండ్రులు కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ పిల్లలకు పౌష్టికాహారం అందించలేకపోతున్నారు. రోజువారీ కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటువంటి కుటుంబాలకు పోషణ మాసోత్సవాల్లో పోషకాహారం అందించనున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, అంగన్వాడి టీచర్ వసంత తదితరులున్నారు.

# మత్తుపదార్థాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

- నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు

**సిద్దిపేట, సెప్టెంబర్ 18, (ప్రజాజ్యోతి) :** తాత్కాలిక ఆనందం కోసం యువత తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ అన్నారు. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నార్కోటిక్ డాగ్స్ సాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అంబేద్కర్ నగర్, లాల్ కమాన్, నర్సాపూర్ చౌరస్తా, కల్లు కాంపౌండ్లు, పాన్ షాపులు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అక్రమంగా గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు . మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు విక్రయించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మత్తు




పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ మహిళా బ్లూ కోల్ట్స్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

వైద్యాధికారి డాక్టర్ మహారాజ్.

**రాయపోల్ సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని రాయపోల్ వైద్యాధికారి డా. మహారాజ్ అన్నారు. గురువారం రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రోగ్రాం అధికారి డా. ఆనంద్, గజ్వేల్ డివిజన్ అధికారి డా. శ్రీనివాస్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళలు, శిశువుల ఆరోగ్యం కోసం స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలు శిశువులు సమతుల పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటే ఆ కుటుంబం, సమాజం అంతా ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. మహిళలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యం కోసం వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో కళ్ళు, చెవులు, ముక్కు, గొంతు



, చర్మం,ఇతర సమస్యలు వంటి రోగాలకు ఆయా విభాగాల డాక్టర్లు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. ప్రవీణ్, డా. రవితేజ, డా. వినీల, డా. ఫాతిమా, డా. శ్రావణి, డా. రచిత, డా. శివకుమార్, డా. స్టెన్లీ, డా. సారా ఫిరదోస్, హెచ్ఈఓ శ్రీనివాస్, సిబ్బంది వినోద, మంజు, నీరజ, మోహన్ రావు,ప్రవీణ్, లింగం, మంజుల, భాగ్య, ప్రేమ, మాధవి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి, వీరాపూర్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**బెజ్జంకి సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** మండలంలోని తోటపల్లి, వీరాపూర్ గ్రామాలను గురువారం రోజు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. తోటపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రిజిస్టర్లను పరిశీలించి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం వీరాపూర్ గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లును, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ



ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులకు గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేగంగా ఇంటి నిర్మాణం పూర్తిచేసుకోవాలని లబ్ధిదారులకు తెలిపి, ఇండ్ల పురోగతిని త్వరితగతిన పీఎంఏవై యాప్ లో అప్లోడ్ చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ కె.ప్రవీణ్, పంచాయితి కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



**రాయపోల్ సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు కష్టసుఖాలలో అండగా నిలబడుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయపోల్ మండలం ఎల్కల్, అనాజీపూర్, తిమ్మక్ పల్లి గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జాల రాజు కుమారుడు జాల హర్షిత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అనాజీపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎనుముల నర్సింహ రెడ్డి మాతృమూర్తి ఎనుముల లక్ష్మి, తిమ్మక్ పల్లి బీఆర్ఎస్ యువనాయకులు ఎంకొల్ల రాజు మాతృమూర్తి ఎంకొల్ల లక్ష్మి, అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ కార్యకర్త ఉడిది శేఖర్ ఇటీవల మృతిచెందగా వీరి కుటుంబాలను పరామర్శించడం జరిగిందన్నారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడవద్దని మీ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, నియోజకవర్గం బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు మున్నా, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజీ రెడ్డి,నాయకులు ఇప్ప దయాకర్, వెంకట్ గౌడ్, రామచంద్రం గౌడ్, భార్గవ్, శ్రీధర్, మురళి గౌడ్, చింత కింది మంజూర్, గురు ప్రసాద్, లక్ష్మారెడ్డి, మహేష్,నందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఈవిటీజింగ్, డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాలలో



గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈవిటీజింగ్, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీమ్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈవిటీజింగ్ వంటి సామాజిక సమస్యలు యువత జీవితాన్ని దెబ్బతీస్తాయన్నారు. మాదకద్రవ్యాల వాడకం వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తి కలవారని అలాంటి శక్తిని మంచి దిశగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, సాంస్కృతిక, సామాజిక రంగాలలో ప్రతిభ చూపాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తిరునహరి రణధీర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.